జీవాధనేన శతకము

13381

శ్రీ

జనార్దన శతకము.

ఇది

అమలాపురం తాలూకా కమిని వాస్తవ్యుండును,

ప్రస్తుతము రాజమండ్రి అడిషనల్ టెంపోరరీ

సబుకోర్టు ప్రధానమంత్రి పదస్థుండును,

అగు

చింతపెంట సుబ్రహ్మణ్యముచే

రచించఁబడినది.

మొదటికూర్పు 200 ప్రతులు.

విశ్వాసరాయపురమున

కస్తూరి శివశంకరకవిచే,

సుదర్శనీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడెను.

1915

[illegible] శ్రీ శారదాంబాయై నమః

శ్రీ జనార్దన శతకము.

ఉ॥ శ్రీధర! కంజలోచన! యశేష వియచ్చర సిద్ధసాధ్య వి
ద్యాధర చారణోరగ గణార్చితపాదసరోజ! సర్వలో
కాధిప! భక్తహృత్సరసిజాంతర నిత్యనివాస! కోటిసూ
ర్యాధిక దివ్యతేజ! పరమాత్మ! ముకుంద! హరీ! జనార్దనా॥ ౧,

చ॥ కొలుతును సర్వదేవతలకుం బ్రభువౌ నిను విఘ్ననాధుడుం
బలుకులవెలంది లక్ష్మియును బద్మభవుండును శంకరుండు నా
వలన బ్రసన్నులై కృతికి భంగములన్బడవాపి విద్యయుం
గలిమియు నాయువు న్శుభము గల్గగ జేయుటకై జనార్దనా॥ ౨

చ॥ తినదిన బంచదారగు తీపియు వెక్కసమైనజిహ్వ త
క్కసరుచులం గొనంగ దమకించినయట్లె మహాప్రబంధముల్
వినివిని చాలవేసరిన వీనుల కింపుజనింప దీనినే
వినిచెద నీకుగైకొని పవిత్రుని జేయుము నన్జనార్దనా॥ 3॥

చ॥ పలుకులచే మనంబునను బ్రస్తుతిసేయ దలంప బూనగా
దలమయి యుండనట్టి పరతత్త్వము వర్ణనసేయబూనితిం
దెలివియొసంగి యేక్రియ గృతిం గొనసాగగ జేసెదో కవీం
ద్రులువిని యిచ్చమెచ్చగ బుధుల్భళిరాయనగా జనార్దనా॥ ౪॥

చ॥ కరినయిపుట్ట నీకృపనుగాంతునొ యండజరూపధారినై
వఱలిననన్ను నీకు బనివానిని నొనర్తువొ రాతినైన పా
దరజముసోకనిచ్చి ననుధన్యుని జేయుదొ తప్పెనిట్టి పా
మరనరజన్మమెత్తితిని మాధవ కేశవ శ్రీజనార్దనా॥ ౫॥

ఉ॥ కంటిని రెప్పవ్రాలె మునుగాచితి వర్ధను బోరిలోకులన్
బంటవలంతిఁదుంటరుల బారికిబాపితి వల్ల గొల్లినా।
ల్గంటులనంటి తుంటవిలుకాని హళాహళిగెంట జాలుమేల్।
బంటులజేసికొంటివి సెబాసన నప్పడతుల్జనార్దనా॥ ౬॥

చ॥ నగముగతించె జీవితమశక్తి జనించెను మేన బుద్ధియున్।
బిగిచెడె నింకనైన నినుబ్రీతునిజేయగ నుద్యమించితిన్।
ఖగవరగామి! విఘ్నములు గల్గకయుండ ననుగ్రహించి సా।
కగదగు రోగపీడితునిగా నొనరింపక నజ్జనార్దనా॥౭॥

చ॥ ఒకసమయంబునం బెరుగు నుష్ణము దేహమునందు దానిచే।
వికలతయావహిల్లు నొకవేళను శీతముహెచ్చి స్వస్థతన్।
మకమక జేయు శ్లేష్మమొక మాఱు ఘనంబయి బాధపెట్టుమా।
మక ఘనరోగముల్గెడపుమా! నినుగొల్చెదనో జనార్దనా॥౮

చ॥ ఒసగుము దివ్యదృష్టి భవదుజ్జ్వలతేజము గన్గొనంగ దు।
ర్వ్యసనములన్మదీయ హృదయంబనురాగము జెందకుండ నా।
రసి భవదీయభక్తిని నిరంతరమిమ్ము భవద్గుణంబులే।
రసన సదాగ్రహింపగ బరాత్పర సేయగదే జనార్దనా॥ ౯॥

ఉ॥ మాయజయించి వెల్వడెడిమార్గముగానక మార్గదర్శి నీ।
వేయని యుద్ధరింతువని వేమరు పిల్చిన రావదేమి యో।
హోయని పల్కవేమి యిటులూరకయుండుట కేమికారణం।
బాయిభరాజు పిల్వగ సహాయమొనర్పవె ముజ్జనార్దనా॥౧౦॥

ఉ॥ కోతులనేలినాడవట కోతి మదీయమనంబు లిప్తలో।
భూతలమెల్ల గ్రుమ్మరగబోవును నిల్కడగానరాదు కా।
మ్మాతురవృత్తినందనిఫలాప్తికి నత్త్రొగిసాచు దీనిదు।
ర్నీతియడంచి నీకడనె నిల్పుము కొల్వనకుంజనార్దనా॥ ౧౧

ఉ॥ ఏయడుగిచ్చె గౌతమమునీంద్రున కింతిసుఖంబు మిన్నుమ।
న్నేయడు గాక్రమించె బలి నేయడుగౌదల ద్రొక్కె పావనుం।
జేయగ జాలె నగ్రహునిచేతను నేయడుగయ్యె ధౌత మే।
నాయడుగుం దలంచెద భవార్తి నివృత్తికినై జనార్దనా॥౧౨॥

ఉ॥ మాధవుడే యుమాధవు డుమాధవుడే తగుమాధవుండునై।
వేధయు నాదశక్తియును వేల్పులు నీదగురూపభేదముల్!
సాధులెఱుంగ నేర్తురిది సత్యమటంచు మనంబులందు శ్రీ।
నాధుని నిన్ను శంకరుని నమ్మి భజింపదగుం జనార్దనా॥౧౩॥

ఉ॥ ఏసుకృతం బొనర్చితి మహీస్థలి నీదగు ప్రాపుగాంచగా।
భూసురవర్యకోటికిని భూరి సువర్ణమొసంగియుంటినో।
చేసితినో జపంబులు విశేష తపంబులు నధ్వరంబులుం।
దాసజనావనా యెటుల నద్దరి జేర్చెదవో జనార్దనా॥ ౧౪.

ఉ॥ తావక పాదభక్తిజలదంబవలీల సమస్తకామ్య స।
స్యావళి బండజేసి హృదయస్థలి దాపము వాపి త్వత్కృపా।
పావన నిర్ఝరోదక జవంబున బాతక కాష్ఠపాళి బల్।
త్రోవల తీవ్రవేగగతి ద్రోలదె దవ్వులకుంజనార్దనా। ।౧౫.

చ॥ సమరధరాగతాసురనిశాతశిలీముఖ ఖడ్గశక్తికుం।
తముసలశూల పాశముఖ దారుణసాధన భేదనక్రియా।
క్షమము సుదర్శనాఖ్య వరచక్రముగొల్తు మదీయవిద్విష।
త్ప్రమథనమాచరింప నిరతంబును నెమ్మదిలో జనార్దనా॥౧౬

ఉ॥ గారెలుబూరెలట్లు పులగంబరిసెల్పరమాన్న మప్పముల్।
సూరలు నూరుగాయలును గోఘృతదుగ్ధదధిప్రపూరముల్।
చారునుదప్పళంబు మృదుశాలివరాన్నమునప్పడంబుల।
వ్వారిగ నీకమర్చితిని వచ్చి భుజింపగదే జనార్దనా॥ ౧౭.

చ॥ తొలుచదువుల్చలంబునను దొంగిలి సంద్రముజొచ్చి రక్కసుం
డెలమి మెలంగ జొరవయి యేగి సనుంగొనిచంపి వల్వకా।
దొలుబలుకుంగమిన్నరల దోడ్కొని వచ్చి యొసంగినట్టినిన్।
బలుమరుగొల్చిసందొలగి పర్వెడవే వెతలొజనార్దనా॥ ౧౮

ఉ॥ కూలుటబాపు మందుకొఱకుం దొలి వేల్పులు వేల్పులుంబగల్।
వీడి కడంక బాలకడలిం దరిగొండను నిల్పి కవ్వపుం।
ద్రాడుగ బాపతేనిని నొనర్చి వెసం దరువంగ మేటితా।
బేలయి కొండ నెత్తితివి వీపున వేల్పులకై జనార్దనా॥ ౧౯॥

ఉ॥ బంగరుకంటి రక్కసుడు పంటవలంతిని బల్మిబట్టి చు।
ట్టంగని వానిదుండగమడంచుటకై పెనుపందిరూపున౯
జెంగున వానిపై గదిసి చేవదలిర్పగ బోరిచంపి నే।
లంగొని తొంటియట్లు మరలన్నిలయింపవె ముజ్జనార్దనా॥ ౨౦॥

ఉ॥ ఇత్తఱివెన్నుదిప్పితునత డేడిగ చూపుమటంచుఁబట్టితో।
మత్తిలిపల్కు తండ్రికిని మానిసిసింగమవౌచు దోచి పె।
న్మిత్తివలెంగడంగి బలిమిం జనిపట్టి యలంచి వ్రచ్చిక్రొ।
న్నెత్తురుద్రావి చంపితివి నిన్నొరులోర్చెదరే జనార్దనా॥ ౨౧

చ॥ తొలుకడ రాయని న్వడలదోలిన మానిసిదిండి వేడి నే।
ర్పలవడ నేల మూడడుగులాతనిచే గొని మిన్నుమన్నుపెం।
పలరగ రెంటగొల్చికొని యాదల మూడవదానిబెట్టి పే।
రలుకను వానిద్రొక్కి యడుగంటగ జేయవె ముజ్జనార్దనా॥ ౨౨

చ॥ సిరిగలవారలై పొగరుజెందిన రాచకొలంబువారిపై।
కిరువదియొక్కమాఱులని కేగి చలంబున వారినందఱం।
బొరిగొని నేలనేలగను బొల్పుగ బాఱునికిచ్చినట్టిని।
న్నరుతమజీ నెమ్మదిందలచినం గడతేఱు వెతల్జనార్దనా॥ ౨౩

ఉ॥ వేడివెలుంగు వంగడము పేర్మిగ నంబది తేలఁజేనికిం।
బోడిమి పట్టినై పుడమిపుట్టువు నట్టిగ జెట్టబట్టి పై॥
డోదులశేసి క్రోతులను దుంటరిమానిసిదిండిజేల జెం।
డాడిన నీకొనర్చెద జొహారులు గైకొనుమో జనార్దనా॥౨౪॥

చ॥ పొరిబోరి నల్లదాత్రిపుడులపోడిమి నూడగ జేసి నేలకుం।
బరువుసడల్చి వేల్పులకు బాఱులకాలకు హాయినిడ్డ యు।
ర్వరకును బుట్టినిల్లగు కురుల్లలగ్గిన నీకు మ్రొక్కఁగా।
బరువిడకుండు నే వెతలు వాసి కెలంకులకుం జనార్దనా॥ ౨౫॥

చ॥ అలతిగ వ్రోళ్లరక్కసి గయాళుల యాండ్రి గుతిన్మరల్చి యు।
వ్పాలతుల నెల్లర న్వాలిచవు ల్మఱగించి మగండ్రిపున్నియం।
బులు హరియించి యా వెనుక బూచుల తేనికి జేతిముల్కివై।
మలమల వారిమాడ్చి పరిమార్చవె చుల్కఁగనో జనార్దనా।౨౬

ఉ॥ ఎన్నడు నేలబుట్టి మడియించెదవో కడు చెడ్డవారలై।
తిన్నని త్రోవలం జనక తేకువ లేక కలంచి పెద్దలన్।
బన్నములంద జేసి చెరుపన్వొనదీయని దుండగీడులన్।
గ్రిన్నన వాఁడివాయిగలకత్తిని ద్రుళ్లడగం జనార్దనా॥ ౨౭॥

చ॥ వదనవిశాలనేత్రమృదుపాదకరంబుల నీరజావళిన్।
రదకుచనాసగంధగమనంబుల కుందరథాంగచంపకా।
బ్జదిగిభరాజినిం గెలువ జాలెడు మోహినివై సురారులన్।
మదసళరాహతిం దెలివిమాలగ జేయవె ముజ్జనార్దనా॥౨౮।

ఉ॥ సంపదలొందినప్పు డతి సమ్మదమందక, లేనిచో విచా।
రింపక సౌఖ్యదుఃఖముల రెంట సమత్వముబూని తృప్తుడై।
కంపము లేక నీపదయుగం బెద జేర్చి భజించు వాడె సా।
ధింప సమర్థుడుత్తమగతిన్ సులభంబుగనో జనార్దనా॥ ౨౯॥

ఉ॥ గంగకు బుట్టినిల్లు హాలకంజరథాంగత్రిశూలముఖ్య స|
త్సంగశలక్షణాశ్రియము మాని మనోజ్ఞమరంద మాధురీ|
సంగమధువ్రతంబు భవసాగరతారణసాధనం బహా|
ల్యాంగనగన్న పెన్నిధి దయాపర నీపదమో జనార్దనా||3౦||

చ॥ కవిజనగేయ పండిత నికాయవిధేయ వినీలకాయ శా|
త్రిపహరివైనతేయ దురితవ్రజ మారుతశాద్రిచేయ సం|
భవసురణాదిదుస్తరవిపత్పరిశోషణనామధేయ దా|
నవనివహాంతరాయ కరుణామయ శ్రీనిలయా జనార్దనా||3౧||

చ॥ కమలదళాయతాక్ష వరకౌస్తుభశోభితవక్షదేవతా|
సముదయపక్ష దుర్మదనిశాచరసంఘవిపక్ష తాపసో|
త్తమవరదానదక్ష నిజదాస జనావనసత్కటాక్ష వి|
క్రమనిటలాక్ష లోకచయ రక్షణదీక్ష హరీ జనార్దనా|3౨|

చ॥ కలుగు జెలంగు రూపఱు జగంబు తలంపున రావణాదిదై|
త్యుల సమయింపగా భువిని నుద్భవమొంది యనేక ఘోరబా|
ధలబడనేల భక్తులను ధన్యులజేయు చరిత్రలిమ్మహిన్|
నిలుపుటకన్నొ సర్చితిధి నిక్కము శ్రీదయితా జనార్దనా||33||

చ॥ భవభయభంగ నిస్తులకృపారసపూరయుతాంతరంగ శా|
త్రవభయకృన్నిషంగ పదతామరసోదితగంగ మా|
నవరమనోజ్ఞభృంగ రమణీయవినీలశుభాంగ ఘోరదా|
నవమదగాఢసంతమసనాశపతంగ హరీజనార్దనా|| 3౪||

చ॥ తపముల శౌచసత్యముల దానపరత్వమున స్నానంబునన్|
విపులదయం దమంబునను వేదకళాధ్యయనంబునం బురా|
ణ పఠనయజ్ఞ తీర్థగమనంబుల జేకుఱునే మహాత్మ! నీ|
కృపగన భక్తిహీనులకు నెన్నటికైన భుజంగ జనార్దనా|| 3౫||

ఉ॥ పట్టితి నీదుపాదముల భక్తుడనంటిని కిల్బిషంబులం।
గొట్టి యభీప్సితంబులొడగూర్చి దయన్నను బ్రోవజాలు బల్।
దిట్టవటంచు నమ్మితిని దీనజనావన నీవు నన్ను చే।
పట్టెదొ లేక దుర్గతులపాలొనరించెదవో జనార్దనా॥౩౬॥

ఉ॥ నీవె కుచేలు బంచముఖునిం బలిదైత్యుని వేడికొంటివం।
చేవినియుండియు న్వరములిమ్మనియే గతి గోరుకొందునో।
దేవ మదీయశక్తి కొలదిం జలమో ఫలమో దళంబొ సూ।
నావళియో యొసంగెద మహాత్మ! కొనందగునో జనార్దనా॥౩౭

ఉ॥ కోసలరాజపుత్రి కనుగొన్న ఘనఘనమహార్ఘపేటి నీ।
తాసతినోమువంట జడదారులదారుల పట్టుగొమ్మ రా।
కాసులకాలమృత్యువు జగజ్జనపావ తమిస్రహేళి నీ।
భాసురవిగ్రహంబు మదిభావన చేసెదనో జనార్దనా॥ ౩౮॥

చ॥ కనకసుచేల నక్రభయకంపితసామజరాజపాల స।
జ్జనసుతశీల నిర్దళితశాత్రవజాల దయాలవాల దు।
ర్జన లయకాలకాల ఘనసారపటీర శతారతార శై।
లనిభయశోవిశాల దివిషన్నుతబాహుబలా! జనార్దనా॥ ౩౯॥

ఉ॥ రాదిదియేమి పాపము పరాకుననైనను జిహ్వ వెంట రా।
మాది సహస్రనామములయందును నొక్కటియైన జేరగా।
బోదుమనంబు సద్గురులపొంతకు దావకపాదసేవకుం।
నీ దయ కెట్లుపాత్రుడను నేనగుదు న్భువిలో జనార్దనా॥ ౪౦॥

చ॥ నినుబురుడించు దొంగ నవనింగన నిన్ను స్మరించినంత నే।
జనులిలబూర్వజన్మముల సల్పిన పాపములన్ హరించివా।
రిని నిను గూడజేయుదట! రేపునుమాపు మనంబులందె ని।
ల్పిన మునిమానసంబులవలీలహరింపవె శ్రీ జనార్దనా॥౪౧

ఉ॥ నీకరుణారసంబు గననేర్చిన రోగి నిరామయత్వముం।
ప్రాకటనిర్ధనుండధికభాగ్య మపుత్రకుడాత్మజాతసౌ।
ఖ్యాకరసుస్థితి న్మతి నిరక్షరకుక్షి సువిద్య మేటిప।
ల్గాకి సుశీలతం బడయుగాకదిబొంకగునే జనార్దనా॥ ౪౨।

ఉ॥ నీరజబాంధవుండు రజనీకరు డబ్ధి ధరిత్రి మిన్ను భూ।
భారధురీణసప్తకుల పర్వతపంక్తి సమీరవహ్నులున్।
దారకలుం గ్రహంబులును దావకదివ్యకళాభవంబులై
మీఱక యుష్మదాజ్ఞ దలమీద వహించి మనుం జనార్దనా। ౪౩

ఉ॥ నీదగుమాయచేత భవనీరజగర్భులె మోహితాత్ములై।
పోదురటంచు వింటిని దపోఘనులయ్యును దాని లోగొనం।
గాదరమౌనె నాకు భవకల్మషకానన తీవ్రహేతియా।
నీదయ ప్రాపులేక మహనీయగుణాభరణా జనార్దనా॥ ౪౪॥

చ॥ చపలత లేని నిష్ఠకును శాంతికి దాంతికి సాధువృత్తికిం।
దపమున కాత్మవిద్యకును దావలమై తగ దేవహూతికిం।
గపిలుడవై జనించి భవకాననపావక సాంఖ్యయోగముం।
గృపనుపదేశమిచ్చి చిరకీర్తి గణింపవె ముజ్జనార్దనా। ౪౫.

చ॥ తపనసహస్రతేజు బరతత్త్వవిదున్ గపిలావతారునిం।
నృపకులపాంసనుల్ ఖలులు నీచులు సాగరులల్పబుద్ధులై।
కుపితునిజేసి దగ్ధులయికూలరె పన్నగవిష్టపంబునన్।
విపులబలప్రతాపజితవిద్విషులయ్యు వెసన్ జనార్దనా॥ ౪౬॥

ఉ॥ పిల్లలయాట మూషికపుబిల్లలప్రాణచయంబు పోకయై।
చెల్లినయట్లె లోకముల సృష్టిని లీలకుజేసి కర్మయుం।
దుల్లముజొన్పి జీవులకు నమ్మలికం బొనరించెదేల యు।
త్ఫుల్లసరోజలోచన రిపుప్రజభీషణ శ్రీ జనార్దనా। ౪౭.

ఉ॥ చిత్తమునీవయిన్నిలువజేయుము కాయము నీసపర్యకా।
యత్తముజేసి దుష్క్రియలయందనురక్తిమరల్చి మేటి స।
ద్వృత్తి జరింపనిమ్ము భవదీయపదార్చక కోటిసత్కృపం।
గుత్తగొనంగ బాత్రితయు గూర్చుమువాకికనో జనార్దనా॥౮౮॥

ఉ॥ నీదు మహాత్మ్యమెన్నఁగ ఫణిపప్రభుడీశుడు గార్తికేయుడున్।
వేదము లోపనన్న నవివేకిని బాపిని మందబుద్ధి గా।
మాది వికారనిర్జితుఁడనై మను నాకదిశక్యమౌనె యు।
న్మాదముగాక యుద్యమము నాయది లెన్నగునే జనార్దనా॥౮౯॥

చ॥ వర దరహాసచంద్రిక లవారిగ భక్తచకోరపాళికిం।
బరమ హితంబొనర్ప నిజభవ్య కళాతిశయంబుచే బుధో।
త్కర కుముదంబులెల్లను ముదంబున రంజిలబొల్చు నీదు సుం।
దర ముఖబింబముం దలతు నామదిదావము వో జనార్దనా॥౯౦॥

చ॥ నిరతము శత్రుకోటి కతినిష్ఠురమై నిజభక్తపాళికిన్।
బరమ శుభావహంబగుచు భాసిలు దృష్టిని బర్వజేయుచున్।
ఖరకర చంద్రదీప్తితులు గల్గి దినంబును రాత్రిజేయు భా।
సుర నయనంబులం గొలుతు శోభనముల్గలుగం జనార్దనా॥౯౧॥

చ॥ అమరవిరోధిసైన్యమద హస్తిపదాతి తురంగశణముల్।
శ్రమగని భీతిలన్ రవము సర్వదిగంతములందు మ్రోసి ది।
గ్భ్రమ గదురంగ జేయు విహగధ్వజ పూరితమైన శంఖ రా।
జము శుభమిచ్చి ప్రోచు ననిశంబును మమ్ము దగం జనార్దనా॥

ఉ॥ అందఱ కన్నిరూపులయి యద్భుతలీల సురారిసేనలన్।
గొందల మంద జేయుచు ముకుంద కరంబుల దేజరిల్లి సం।
క్రందన ముఖ్యనిర్జరవర ప్రమదంబు సెలంగ జేయు నా
నందక మస్మదీయ రిపునాశనకారి యగుం జనార్దనా॥ ౯౩॥

చ॥ ఎఱుగుదు నీవె నాకొఱత లెల్ల సుపుత్రులు భృత్యవర్యులున్
సిరి వరసౌధ మాన్యములు సేకుఱగూడునొ నాకు లేదొ నీ
వరసి యనుగ్రహింప గల వర్ష్మవిధి స్వరదుండ వౌచు నే
మఱియును వానిచే నెపుడు ముక్తి నెకోరుదు నో జనార్దనా॥౧౪

చ॥ బలమున విక్రమంబునను భ్రాభవమందున బుద్ధియందు ని
శ్చలమతి సాహసంబునను సద్గుణసంపద రూపమందు నిన్
జలజభవాదులు న్మిగులజాలుట కల్ల సముండు లేడు నీ
కిల నధికుండవీవె యగు దింతయు నిక్కముగుం జనార్దనా॥౧౫

చ॥ అజ శివ పాకశాసనుల కైనను సాధ్యముగాని కార్యముల్
గజిబిజిలేక సాధ్యములుగా నొనరించితి వెంద సాధ్యముల్
నిజముగ నీకు గల్గవవనిన్ ఘనవైభవలీల గ్రాలుచున్
సుజనులగాచి దుర్జనుల సుక్కఁగ జేయుదు వో జనార్దనా॥౧౬

ఉ॥ బాలురు బొమ్మరిండ్ల బహుభంగుల నందముగా నొనర్చి త
త్పాలకులై యనంతరము పాడొనరించువిధంబునన్భవ
ల్లీలకు ముజ్జగంబులవలీల సృజించి సముద్ధరించి యా
భీలత సంహరింతు వురువిక్రమధుర్యుడవై జనార్దనా॥ ౧౭.

ఉ॥ ఉత్తము లైరి నీచజను లుత్తములెల్లను నీచులైరి స
ద్వృత్తి జరించువారలకు వ్రేగగు జీవనయాత్ర దుర్జనుల్
మత్తిలి మెత్తిరౌదలలు మాధవ నీపదపద్మసేవ కా
యత్తముకారు లోకులు మహాత్మ కనుంగొనుమో జనార్దనా॥౧౮

చ॥ కలిమినెలంత భార్యయు జగంబులస్రష్ట సుపుత్రుడున్ మహా
కలుషవిదారియై వఱలు గంగ సుపుత్రి త్రిలోకరాజ్య ని
శ్చలుడగు శక్రుడగ్రజుడు శంకరుడాప్తుడునై చెలంగు నిన్
దలచిన సర్వసౌఖ్యములు దారసిలుం దఱచై జనార్దనా॥౧౯

ఉ॥ మక్షిక లెట్లుదుంబరము మధ్యమునందు జెలంగు నట్లె యీ।
యకుయక్షకోటిసంఖ్యల యజాండములెల్లను నుద్భవించి సం
రక్షణమొందుచుండి తటిరా వెస నాశనమొందుచుండు నే।
కుక్షిని దానిగొల్చెద ముకుంద యధోక్షజ శ్రీజనార్దనా॥౬౦

చ॥ కులటనుగూడి సన్మహిమగోల్పడి మత్తతచే జరించి ము।
ప్పలవడి యుండగా గొమరు నర్మిలిబిల్చిన నిన్న భక్తితో।
బిలుచుటగా దలంచి మది బ్రీతివహించి యజామిళాఖ్యునిన్।
బొలుపుగనుద్ధరింపవె జముండు చెతం గుమవం జనార్దనా॥౬౧

ఉ॥ గొల్లలపిల్లలం గలసి గోవుల మేపుచు నాటలాడుచున్।
బిల్లనగ్రోవి యూదుచును బెబ్బులులం బెదరించితోలుచున్।
గొల్లగ బువ్వ దేనియలు గ్రోలుచు వన్యఫలాళి గోయుచున్।
దల్లి యశోద యుల్లము ముదంబున దేల్పవె మజ్జనార్దనా॥౬౨

ఉ॥ దారులు గొట్టి పాంథులను దల్లడమందగజేసి సొమ్ములం।
దారుణవృత్తి దోంగిలి మదంబున గ్రుమ్మరుచుండు నద్దురా।
చారు "మరామరా" యనుట సాధనమయ్యెను వానిగావగా।
గోరికలొందకుండుదురె కోరియె నిన్ గొలువ న్జనార్దనా॥౬౩

ఉ॥ తిట్టిన గోపగించుటయు దెల్లము సేయవు సంస్తుతించినన్।
ముట్టవు మిన్న దూషణయు భూషణయు న్సరిగా గ్రహించి నీ
గుట్టెటిగింపవెవ్వరికి గొంచెతనంబొ చలంబొ గర్వమో।
యిట్టిదటంచునీమహిమ యన్లెటుగం దరమోజనార్దనా॥౬౪

ఉ॥ లేదుసుమీ దురాశ కొన లేదుసుమీ పరహేమ ధామ భా।
మాదుల లేదుసుమ్ము కొనియాడుట నీచుల నెన్న దేనియున్।
లేదుదురన్నము న్దినుట లేదుగ్రహించుట దుష్టదానముల్।
నాదెస సుప్రసన్నత గనంబడ జేయగదే జనార్దనా॥ ౬౫.

చ॥ యమ నియమాది యోగములయందు బరిశ్రమ సేయలేదు సం
యముల నుగోష్ఠిచుండి భవదద్భుతచర్య వినంగ లేదు స
ద్విమలమతిం బ్రసూనముల పేరుల నర్పణ సేయలేదు నీ
సముఖము జేరుటెట్లొ యని జంకు జనించె మదిం జనార్దనా।66

ఉ॥ పూజలొనర్చ మల్లెలను మొల్లల నుత్పలచంపకంబులం
జాజుల బొన్నలన్ సరసిజప్రకరంబుల దివ్యగంధ వి
భ్రాజిత పారిజాతముల బాదములిమ్మిక కప్పురంపు నీ
రాజనముం గొనం గదలిరమ్మిటు చేసెదకుం జనార్దనా॥ ౬౭

ఉ॥ దానవ శాసనక్షమ సుదర్శనచక్రము పాంచజన్యమున్
భానుసహస్రదీప్తులను భాసిలు నందకనామ ఖడ్గమున్
బాణపరంపర ల్వరపి వైరుల తుళ్ళడగించు శార్ఙ్గమున్
బూనిన నాల్గుచేతులును బ్రోచు మముంగృపతో జనార్దనా 68

ఉ॥ ద్రోణసుతప్రయుక్తశర దుర్భర వేదన నోర్వలేక ని
ష్ప్రాణత మాతృగర్భ కుహరంబున దల్లడమందు బాలకుం
బ్రాణము వాయకుండ మనుపం గదబూని శరాగ్నికీలలన్
జాణతనంబునన్ గెడపజాలిన నిన్దలతుం జనార్దనా॥ ౬౯

ఉ॥ చింతన సేయుదు న్మదిని శ్రీధర నీయవతారమైన ధ
న్వంతరిని న్నుపర్వకుల వైద్యు సుధాఘటహస్తు సర్వరో
గాంతకు దప్తకాంచన సమంచిత దేహుని దీర్ఘ బాహు న
త్యంత దయాసముద్రుని నిరామయుసుస్థితికై జనార్దనా॥ ౭౦.

ఉ॥ మృత్తిక మ్రింగినాడవని మిత్రులు నన్నయు విన్నవింపగా
దత్తరపాటుచే నడుగు తల్లికి లేదని యుత్తి చెప్పి నో
రెత్తి జగంబులన్నియును హృద్గతమైన తెఱంగు చూపి లో
కోత్తరు డిక్కుమారుడని యుబ్బగ జేయవె ముద్దనాదనా ౭౧

ఉ॥ మేతలు మేయు గోవులను మేపెడు గోపకుమార సంఘమున్।
ధాత హరించి వత్సరము దాచిన గోవులు గోపబాలక।
వ్రాతము నీవయై మెలగి వారిజసంభవ గర్వహారివై।
యాతనిచేత సన్నుతులనందిన నిగ్గొలుతుం జనార్దనా॥ ౨౨.

చ॥ కలకలనవ్వు మోము తొలుకారు మొయిళ్లను గేరు బేరముం।
జిలుకల గేలిసేయదగు చిత్రపు బల్కులు చిన్ని రూపముం।
గలిగి యశోద కెంతయును గన్నులపండువుగాగ నాడు నిన్।
దలచెదనెప్పుడు న్మదిని దాండవకృష్ణ హరీ జనార్దనా॥ ౨౩.

ఉ॥ భావన సేయుదున్ మద శుభప్రదు సర్వకళానిధి న్వ్రయ।
గ్రీవు జితేంద్రియు న్సకలకిల్బిషనాశను లోకవంద్యు నా।
సావిపరప్రభూత శ్రుతిజాలుని దానవసత్కళాభవున్।
బావనమూర్తి నిస్తుల కృపామతి నెల్లపుడుం జనార్దనా॥ ౨౪.

చ॥ ధరణిజ నిచ్చి రామునకు దాసుడవై మనుమంచు బల్క సో।
దరుడగు రావణుండలిగి తన్నిన గ్రన్ననవేగుదెంచి నిన్।
శరణని వేడినంతటనె శత్రుసహోదరుడంచు గొంకకా।
దరమున సద్విభీషణునిధన్యుని జేసితివో జనార్దనా॥ ౨౫.

ఉ॥ కావరమేర్పడన్ రుమను గైకొని తమ్ముని నిష్కళంకు సు।
గ్రీవుని బాఅదోలి కడుగేరెడు వాలిని నొక్కకోలచే।
జావగ నేసి యా రుమను సర్వవనేచరరాజ్యలక్ష్మితో।
నీవు దినేశసూనునకు నెమ్మనొసంగితివో జనార్దనా॥ ౨౬.

చ॥ మదమున దుస్ససేను డనుమానము మాని వినిర్మలాంగి ద్రౌ।
పది సభకీడ్చి తెచ్చి నలువ ల్దొలగింప గడంగ ద్వారకా।
సదనుడ కృష్ణ కావుమని సాధ్వి మనంబున నిన్ను వేడ న।
మ్ముదితకు నక్షయంబులుగ బుట్టములిచ్చితివో జనార్దనా॥ ౨౭.

ఉ॥ స్పర్ధ సహించి యాదవులపై విలయాభ్రము లింద్రుడంపి పృ
థ్వ్యర్థుల నాలమందలను నశ్మచయంబుల ముంచుచుండ గో।
వర్ధనభూధరం బతిజవంబున నెత్తి మహేంద్రు యత్నమున్
వ్యర్థముచేసి యాదవుల నాలను గాచితివో జనార్దనా॥ ౪౮.

ఉ॥ కూటికి గుడ్డకాత్మజులు కుయ్యిడ గన్గొనలేక నెమ్మదిన్।
నాటిన చింతచే ననుదినంబు కృశించుచు నెట్టికేలకున్।
హాటకచేలు కృష్ణ నిను నర్థి గనుంగొన వచ్చినంతనే।
కోటిధనంబు లిచ్చితివి కూర్మి కుచేలునకుం జనార్దనా॥ ౪౯.

ఉ॥ రావణు సంహరించి కొనిరావలె సీతను లంక కేగగా।
ద్రోవ యొసంగుమంచు వినతుండగు నిన్నొక మర్త్యుడంచు దా
భావనచేసి త్రుళ్లిపడు వార్ధిని భీషణకోప దృష్టిచే।
జీవనహీను జేసి చన సేతువు గట్టితివో జనార్దనా॥ ౫౦.

ఉ॥ నందుని మందలో దినదినంబును వర్ధిలుచుంటివంచు ద।
న్నుం దునుమంగ జాలిన ఘనుండవటంచును గంసుడెంతయున్।
గొందలమంది చన్నుగవకు న్విషలేపమొనర్చి పూతనా।
ఖ్యం దఱుమంగ జంపితివి కాముని బాల్గొనుచుం జనార్దనా॥ ౫౧

ఉ॥ చిల్లరచెయ్యువల న్మిగుల జేయుచు నుంటివటంచు గోపికల్।
తల్లికి జెప్పి మొఱ్ఱిలిడ దండితు జేయదలంచి నిన్ను దా।
మెల్లన రోటగట్టిన సమీరరయంబున బాటి మద్దులం।
బెల్లుగ గూల్చినట్టి నిను బేర్కొన గూలు రుజల్ జనార్దనా॥ ౫౨

చ॥ ఖగ శశి మంగళజ్ఞ గురు కావ్య శనైశ్చర రాహు కేతువుల్।
మిగుల బ్రసన్నులై పరమమిత్రగృహంబుల నుచ్చరాసులన్।
స్వగృహములన్వసించి యతిసౌమ్యతతో భవదీయదాసులన్।
దగ బరికించి కాతురు ముదంబెసగ న్భువిలో జనార్దనా॥

చ॥ గ్రహగతి బాగులేదని వగం దిగులొందుచు శాంతినల్పుచున్
బహుధనధాన్యముల్ జపతపంబులకై వ్యయపెట్టుచున్ వృథా।
తహతహనొందనేల విరిదమ్ముల గేరెడు నీపదంబులన్।
రహిఁగొలువంగ సర్వగ్రహరాజి శుభంబిడదే జనార్దనా।౮౪

ఉ॥ నీరదపంక్తి వెల్వడెడి నీరము నీరధి జేరునట్టులే।
చేరును దేవతావళికి జేసినపూజలు నిన్ను వేళ్లకుం।
జేరిన నీరముల్ బలము చెట్టునకంతకుగూర్చునట్లు చే।
కూరు ముదంబు దేవతలకున్ నినుగొల్చిన నో జనార్దనా॥౮౫

చ॥ శిరములు వేనవేలును విశేషపుసంఖ్యల శ్రోత్రనేత్రముల్।
కరములు పాదముల్ గలిగి కంజభవాండములెల్ల దానయై।
పరగిన నిన్ననంతుని స్తవంబొనరింప దలంప నేరికిం।
దరమగు నాసహస్రఫణధారియు జాలడనన్ జనార్దనా॥౮౬

ఉ॥ నాదు మొఱాలకించి నను నారద శౌనక భీష్మదాల్భ్య ప్ర।
హ్లాద పరాశరాత్మజ శుకార్జున శంకర పుండరీక శ।
క్రాదులలోన నొక్కనిగ నాత్మదలంచి పదారవిందముల్।
నాదుమనంబున న్ముదమెలర్పగ నిల్పగదే జనార్దనా॥ ౮౭

ఉ॥ ఏటికి నీకు జాలి యుదయింపదు నాపయి నెంతవేడినన్॥
బాటలు గొట్టి పాంథులను బాధలబెట్టితినో మదంబునన్।
బోటుల శీలముల్ చెఱిచి పుల్కసవృత్తి జరించి యుంటినో।
నోటను రామరామ యననో యొకమాఱయిన జ్జనార్దనా॥88

చ॥ అగు గణియింప దారకల నద్రుల నన్నిటి బిండిగొట్టగా।
గగనము గ్రిందుసేయగను గాళ్యపి మీదొనరింప సూర్యచం
ద్రగతుల దాఱుమాఱుగ నొనర్పగ శక్యమె ముక్తికాంతసో।
యగమును జూరగా గొనగ నబ్జజ సాంబులకే జ్జనార్దనా॥89

ఉ॥ వెన్నల దొంగిలించియును వేశ్రితల సచ్చరింతంబు లన్నియున్।
సున్నరయొనర్చి యుండియును జోరుడటంచును జారుడంచు నీ।
వెన్నిక జెందియుండియు మహిం దగు మన్ననలొందుచుంటివో।
పన్నగశాయి నిన్నుపుడు బాపములంటమిచే జనార్దనా॥౯౦.

చ॥ కరులు హారు ల్భటావళులు కాంతలు రత్నచయంబు సౌధముల్
సిరియు బలంబు పెంపును నశించు,నశింపదు తావకాంఘ్రిపం
కరుహాయుగార్చనాఫలము కల్మషమెల్లఃహరించి ముక్తిచే।
కుటుటకు సాధనంబగు నకుంఠితవైఖరి నోజనార్దనా॥ ౯౧.

చ॥ ఉరుమృదుభావ కల్పిత శతోత్పల చంపక పుష్పమాలికా।
విరచిత పూజలందికొని ప్రీతమనస్కుడవై కృపామతిన్।
పరసపు దావులం బరవశత్వముజెంది మదీయ పూర్వజ।
న్మ రచిత కర్మవాసనల మాయగ జేయగదే జనార్దనా॥౯౨.

చ॥ దశనదనోగ్రసర్పవినతాసుత తాపసవర్గకామ్యదా।
దశరధమానవాధిపసుతా తనుకాంతివిడంబితాంబుదా।
దశవిమలావతార హతదానవవీరవరోరుదుర్మదా।
దశహరిదగ్రనైల్యపరిధావకశుభ్రయశా జనార్దనా॥ ౯౩॥

చ॥ జయజయ శ్రీరమారమణ సామజరక్షణ సారసేక్షణా।
జయజయ పాపనాశన విశాలయశోధన సత్యభాషణా।
జయజయ చండశాసన నిశాచరభీషణ సాధుపోషణా।
జయజయ ధర్మసద్వసన సత్వగుణాభరణా జనార్దనా॥ ౯౪.

చ॥ కలిగిరి విప్రవర్యులు ముఖంబున రాజులు బాహులందు వై।
శ్యులు భవదూరుదేశముల శూద్రులు పాదముల న్మనంబునన్
జెలువలతేడు భాస్కరుడు చక్షుల గాడుపు లూర్పులందు ది।
క్కులచెవుల ధ్వనంజయుడు గోపతి యాశ్యమునన్ జనార్దనా॥

చ॥ ధనములు ధాన్యరాసులును దాసులు భార్యయు స్వార్థచిత్తముం
దనయులు బంధుమిత్రులును దావక పాదసరోజ సేవకున్
ఘనతరసాధనంబులుగ గల్పన సేయుము సాకు నీవయిన్
మనమున భక్తినిల్పగ రమాధవ సేయుమొగిన్ జనార్దనా॥ 96

చ॥ కాలదికిమిాటి పీటలు కూడునె ఘూన మదీయవర్ణనల్
పలువగ నీరజాతభవసాంబులకన్న ఘనుండ యంచు నా
వలనను నేరమెంచక భవత్పదభక్తుడుగా దలంచి నా
పలుకుల కార్యమెచ్చి మనుపంగదె సత్కృపతో జనార్దనా॥ 97

ఉ॥ ఏ చెవులన్వినంబడ గజేంద్రునిదూరపుమొఱ్ఱ పుట్టెని
క్కే చెవులయ్యెదక్కులకు నెల్లను గుండల మండితంబులై
యే చెవులింపుగుల్కు మణిహేమవినిర్మల కాంతిచేత నీ
వా చెవులుల్లసిల్ల వినుమా కృతిజెప్పితినో జనార్దనా॥ 98

ఉ॥ మంగళ మింద్రనీలమణి మంజులమంగళ దేహకాంతికిన్
మంగళ మిందిరాహృదయ మందిరవాసికి శుభ్రహాసికిన్
మంగళ మిందుచందన సమానసుకీర్తికి శాంతమూర్తికిన్
మంగళమంబుజాక్షున కుమాధవమిత్రునకుం జనార్దనా॥99

ఉ॥ రాజితసద్గుణాళ్రియుడు రాముడు తండ్రియు తల్లి చాయ వి
భ్రాజిత చింత పెంటకులరత్నము వేంకటరత్న మగ్రజుం
డో జగదీశ సుబ్బయుని యోగిని దావకభక్తుడన్వర
ద్విజకులుండ బద్యశతదామ మొసంగితినో జనార్దనా॥ 100

ఉ॥ చుట్టములెల్లరున్ ధనికుచుట్టును జేరి సుఖించి లేమి క
న్పట్టం దొలంగిపోదురు నెపంబులువన్ని దయామయుండవే
పట్టునబాయవీవు బహుభంగుల జీవుల నుద్ధరింపగా
గట్టిగ గట్టికొంటివట కంకణమింపుగ నో జనార్దనా॥ 101

ఉ॥ బంధువులెల్లనిచ్చలనె పాయుదు రొక్కడు వెంటరాడు నీ
వెందును నందు బాయక యహీనకృపామతి దోడునీడవై

యుందవు కర్మరూపియున సూత్రము త్తల్ల రెజింగ్కదిని నీ
యందె మనంబులన్నిలిపి యర్చన సేయుదు రో జనార్దనా॥ 102

ఉ॥ సర్వర మల్లరోసి కరుణావనధిన్ భగవంతు గొల్వగా
శాశ్వతసౌఖ్యమబ్బునని సన్నుతి జేసితి మున్ను రామలిం
గేశ్వరునన్ కృ పద్యశతి మించవల రారగ జెప్పియిప్పు డ
ఖిలేశ్వర నిన్ స్తుతించి కృతకృత్యతగాంచితి నో జనార్దనా॥ 103

చ॥ కమినియనంగ నొక్క నా కగారియము గాలిమి తీరమందు ను
త్తమగుణుతో నియోగికుల తల్లజాలందున జింత ... వా
రమలయశః ప్రభావ ఘను ... విలసిల్లెదు రట్టివారి వం
శమున జనించి కొ ... సిన్నదిలో జనార్దనా॥ 104

ఉ॥ రాక్షసవత్సరంబునను రమ్య ... తమునందు బద్మ ప
త్రాక్షు ... నిరంతరమును నిం దగ
గ్రితిరసన్ను పద్యశత వాము సుధీంపితు జేసినట్టి స
త్సంతానమునందు ... దాసుడుగా జనార్దనా॥ 105

ఉ॥ ఘు ... యిల్లైన పాపము లరేంత ... నెప్పు జేయుచుం
... నూ ... త్తుల విఫలంబున ... దల లౌత్తి ధర్మముల్
... ... సింపుచును ... ... సిపుచ్చు న
... రల కేనుఖంబు ... ... భోగ్యమగ్గుం జనార్దనా॥ 106

శా॥ ధవళగిరి ... ... తరు ... వసారసాం ... బకా
విదసపారిజాత ... కమకాంతివినిర్జిత నీలకంధరా
... ... కరస్థిత ... ఖగేంద్రవాహనా
... ... బుర్విత్యయున ... ... జనార్దనా॥ 107

ఉ॥ వ్రిజలకుస్వ స్థిగావృత ప్యాపాలురు న్యాయపరైకచిత్త వృ
త్తిగ గతిసేల పన్నములు ... వహించుత నోధరాముని
వ్రిజను సమ స్తలోకంబు ... లుత న్,బ్రకృతా హవంబునన
విదయుము ... చేరి సుతి ... మె పీకరుణన్ జనాద్రనా॥ 108

ఓం తత్సత్ బ్రహ్మార్పణమస్తు.

— —